# ఏడవ భారత్-రిపబ్లిక్ ఆఫ్ కొరియా జాయింట్ కమిషన్ మీటింగ్

నవంబర్ 8, 2013

ఏడవ భారత్-రిపబ్లిక్ ఆఫ్ కొరియా జాయింట్ కమిషన్ మీటింగ్ ఈ రోజు న్యూ ఢిల్లీ లో జరిగింది. భారత్ పక్షానికి విదేశీ మంత్రి శ్రీ సల్మాన్ ఖుర్షీద్ ప్రాతినిధ్యం వహించగా , రిపబ్లిక్ ఆఫ్ కొరియా పక్షానికి వారి విదేశీ మంత్రి , శ్రీ యూన్ బుయ్యంగ్-సే ప్రాతినిధ్యం వహించారు. భారత్ డెలిగేషన్ లో విదేశీ శాఖ , రక్షణ శాఖ , విమానయాన శాఖ , షిప్పింగ్ శాఖ , కామర్స్ మరియు ఇండస్ట్రీ మరియు ఒరిస్సా ప్రభుత్వపు సభ్యులు పాల్గొన్నారు.

గడచిన కొద్ది సంవత్సరములలో లోతైన మరియు అనేక అంశాలను కూడుకుని వ్యూహాత్మక భాగస్వామ్యాముగా ఎదిగిన ద్వైపాక్షిక సంబంధాలను ఇద్దరు మంత్రులు సమగ్ర సమీక్ష చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలలో వచ్చిన పురోగతి ఉచ్ఛ స్థాయి పర్యటనల వల్లే సాధ్యమయిందని పేర్కొంటూ, ఇద్దరు 2014 మొదట్లో కొరియా రాష్ట్రపతి మేడమ్ పార్క్ గెన్-హాయే భారత్ పర్యటన యొక్క సాధ్యాసాధ్యాలను పరిశీలించారు.

రాజకీయ, సెక్యూరిటి , వ్యాపార , పెట్టుబడులు , కన్సులర్ , శాస్త్రపరమైన మరియు సంస్కృతి పరమైన విషయాలతో కూడిన వ్యూహాత్మక మరియు ఆర్థిక అంశాలను ద్వైపాక్షిక సంబంధాలలో జోడించటానికి మార్గాలను సమావేశము చర్చించింది. పరస్పర ఆసక్తి కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాలు కూడా చర్చించటం జరిగింది.

వచ్చే సంవత్సరములో ఇరు పక్షాలకు అనువైన సమయములో జరిగే 8 వ జాయింట్ కమిషన్ మీటింగ్ సియోల్ లో రావాల్సిందని విదేశీ మంత్రికి రిపబ్లిక్ ఆఫ్ కొరియా విదేశీ మంత్రి శ్రీ యూన్ ఆహ్వానించారు.

న్యూ ఢిల్లీ
నవంబర్ 9, 2013